# నేడు జిల్లాకు దేవాదాయ శాఖ మంత్రి రాక

## గండి క్షేత్రంలో మంత్రి పర్యటన



**వేంపల్లి మే 11 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మే 12వ తేదీ (మంగళవారం) కడప జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా చక్రాయపేట మండలం, మారెళ్ళమడక గ్రామంలోని ప్రసిద్ధ గండి క్షేత్రం (శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయం) లో నిర్వహించే కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొంటారు. మంత్రి పర్యటన వివరాలు : ఉదయం 06:00 గంటలకు: నెల్లూరు నుండి రోడ్డు మార్గంలో బయలుదేరుతారు. ఉదయం 10:00 గంటలకు: కడప జిల్లాలోని చక్రాయపేట మండలం, మారెళ్ళమడక గ్రామంలో గల గండి క్షేత్రానికి చేరుకుంటారు. ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 వరకు: శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయ సందర్శన, అక్కడ జరుగుతున్న "కుంభాభిషేక మహోత్సవం"లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12:30 గంటలకు: గండి క్షేత్రం నుండి నెల్లూరుకు తిరుగు ప్రయాణం అవుతారు.


వైఎస్ఆర్ కడప వార్త



తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 12 మే 2026


# కమిషనర్‌కు స్వాగతం పలికిన ఇంజనీరింగ్ అధికారులు

**కడప కార్పొరేషన్ మే 11 ప్రభాతవార్త:**

కడప నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ భావన.హెచ్ ఎస్ కు ఎస్ ఈ చెన్నకేశవరెడ్డి, ఈ ఈ అన్నా రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, సెక్రటరీ నర్సా రెడ్డిలు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కడప సోమవారం కడప నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ గా రాజంపేట రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ భావన బాధ్యతలు స్వీకరించారు.




### ప్రభుత్వ కార్యాలయాల్లో

# ఈఆఫీస్ వినియోగం తప్పనిసరి

- భౌతిక ఫైళ్లకు ఇకపై తావులేదు
- కఠిన ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి
- ఫైళ్ల పరిష్కారంలో జాప్యంపై సీరియస్
- ఆడిట్ టీమ్‌లతో తనిఖీలకు ఆదేశం
- రెండు రోజుల గడువు విధింపు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప, మే 11, ప్రభాతవార్త:**

డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల నిర్వహణ కేవలం ఈ ఆఫీస్ ద్వారానే తప్పనిసరిగా జరగాలని, భౌతిక ఫైళ్లను వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ సమావేశపు హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీదర్ చెరుకూరి తోపాటు జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా, డిఆర్ఓ మల్లికార్జునుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆఫీసు ద్వారా ఫైల్స్ పంపాలని గత ఆరు నెలలుగా ఆదేశాలు ఉన్నప్పటికీ, కొన్ని కార్యాలయాల్లో అంతర్గత ఫైళ్లను ఇంకా భౌతికంగానే నడుపుతున్నారని, ఇది క్రమశిక్షణారాహిత్యమే కాకుండా చట్టవిరుద్ధమని ఆయన హెచ్చరిస్తూ, మంగళవారం సాయంత్రం లోపు ప్రతి కార్యాలయం నుండి ఫైళ్ల గణాంకాలను సమర్పించాలని ఆదేశించారు. ప్రతి అధికారి తమ లాగిన్ లోకి వచ్చిన ఫైల్‌ను గరిష్టంగా రెండు రోజుల్లోపు పరిష్కరించాలని, జాప్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా ఆడిట్ బృందాలతో తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. అధికారుల పనితీరును విశ్లేషిస్తూ, జిల్లా కలెక్టర్ స్థాయిలో తాను నెలకు సుమారు 1500 ఫైళ్లను సగటున ఒక రోజు 13 గంటల్లో పరిష్కరిస్తుండగా, డీఆర్వో కేవలం రెండు గంటల్లోనే ఫైళ్లను క్లియర్ చేస్తున్నారని ప్రశంసించారు. అలాగే ఏవో కలెక్టరేట్ 10 గంటల 57 నిమిషాలు, సబ్ కలెక్టర్ భావన 9 గంటలు, రిమ్స్ డెప్యూటీ డైరెక్టర్ 19 గంటలు, డీఈఓ 2 రోజుల 49 నిమిషాలు, ఐసీడీఎస్ పీడీ 3 రోజుల సగటు సమయాన్ని తీసుకుంటున్నారని వివరించారు. అయితే, కొందరు ఆర్డీవోలు, మున్సిపల్ కమీషనర్లు ఫైళ్ల పరిష్కారానికి 6 నుండి 11 రోజుల సమయం తీసుకోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ, ఇకపై ప్రతి వారం ఈ పనితీరుపై సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు. ఈవేదిక ద్వారా అందే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలనన్నారు. ముఖ్యంగా వేసవిలో ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలోనే ప్రజల సమస్యలను స్థానికం గానే గుర్తించి మండల స్థాయిలోనే పరిష్కరించేలా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి వెంకట పతి, జడ్పి సిఇఓ సుబ్రమణ్యం, డిఆర్డిఏ పిడి జి.రాజ్యలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్లు రంగస్వామి, శివరామిరెడ్డి, ఇన్చార్జి డిపిఓ వెంకట సుబ్బయ్య, ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కడప నేలలో ఊబికొస్తున్న ఆశలు

### జలధార వరప్రసాదంగా మారింది

### ఉపాధి హామీ నిధుల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం



చింతకొమ్మ దీన్నే మండలం బూసిరెడ్డిపల్లి పంచాయతీలో వేగంగా బాలుపల్లి చెరువు పనులుజిల్లాలో జలధాం కార్యక్రమం ఒక విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సమన్వయంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం, జిల్లాలోని భూగర్భ జల మట్టాలను పెంచడమే కాకుండా, వేలాది మంది కూలీలకు ఉపాధి కల్పిస్తోంది. ఇందులో భాగంగా బూసిరెడ్డి పంచాయతీలో వేగంగా బాలుపల్లి చెరువు పనులు జరుగుతున్నాయి. కడప నేలలో ఉబికి వస్తున్న ఆశలువర్షాభావ పరిస్థితులను అధిగమించడానికి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి జలధార ఒక వరప్రసాదంగా మారింది. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు పండుగలా సాగుతున్నాయి.జిల్లా యంత్రాంగం మైక్రో లెవల్ ప్లానింగ్‌తో ప్రతి గ్రామంలోనూ నీటి సంరక్షణ నిర్మాణాలపై దృష్టి సారించింది. అందులో భాగంగా జిల్లాలో వేలాది సంఖ్యలో ఫాం పాండ్లు (పంటకుంటలు), ఊట చెరువుల పూడికతీత పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.వర్షపు నీరు వృథాగా పోకుండా, కొండ వాలు ప్రాంతాల్లో సి.సి.టి పనులు చేపట్టడం వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతున్నాయిఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ద్వారా వేసవి కాలంలోనూ వేలాది మంది వలస వెళ్లకుండా సొంత ఊర్లోనే ఉపాధి పొందుతున్నారు."జలధార కార్యక్రమం వల్ల జిల్లాలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయి:..గతంతో పోలిస్తే జిల్లాలోని అనేక మండలాల్లో బోర్లలో నీటి మట్టం పెరిగింది. నీటి లభ్యత పెరగడంతో రైతులు ఆశావహ దృక్పథంతో పంటలు సాగు చేస్తున్నారు. ముఖ్యంగా ఉద్యానవన పంటలకు ఈ పథకం ప్రాణవాయువుగా మారింది. ఉపాధి హామీ నిధుల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైంది. కూలీల ఖాతాల్లోకి నేరుగా నగదు జమ అవుతుండటంతో వారి జీవన ప్రమాణాలు పెరిగాయి."జలధార కేవలం ఒక పథకం కాదు, జిల్లా భవిష్యత్తుకు భరోసా. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు అందిపుచ్చుకోవడం వల్ల కడప జిల్లా జలసిరితో కళకళలాడుతోంది."రాష్ట్ర ప్రభుత్వ పట్టుదల, అధికారుల నిరంతర పర్యవేక్షణ,ప్రజల భాగస్వామ్యం వెరసి కడప జిల్లాలో జలధార ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ పనులు రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఉపాధి హామీ పనుల ద్వారా పచ్చదనం పెరగడమే కాకుండా, రాబోయే తరాలకు జలనిధిని అందించే దిశగా అడుగులు వేస్తోంది... జలధార ఉపాధి హామీ పనులపై లబ్ధిదారుల స్పందన..ఈ పనుల వల్ల తమకు ఎదురవుతున్న ప్రయోజనాలపై స్థానిక కూలీలు రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు



జలధార పనుల వల్ల మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ చెరువు అభివృద్ధి చెందడం వల్ల మా జీవాలకు (గొర్రెలు, మేకలు, పశువులు) నీటి వసతి బాగా దొరుకుతుంది. అంతేకాకుండా, చెరువులో నీరు నిలవడం వల్ల మా పొలాల భూగర్భ జలమట్టం పెరిగి బావుల్లో నీరు సమృద్ధిగా ఉంటుంది. మూడు పల్లెల రైతులకు ఇది ఎంతో మేలు చేస్తుంది.

**నారాయణ రెడ్డి (బాలుపల్లె)"**



"ఉపాధి హామీ పథకం ద్వారా మాకు పనులు కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు. చెరువులో కంప కొట్టడం, గుంతలు తీయడం వంటి పనుల వల్ల వర్షపు నీరు నిలిచి, భూగర్భ జలాలు పెరుగుతాయి. దీనివల్ల బాలపల్లె, గోపనపల్లి, అపరాసుపల్లి గ్రామాల్లోని వ్యవసాయానికి, పశువుల దాహార్తికి ఎంతో ఉపయోగకరంగా ఉంది. మాకు కూలీ డబ్బులు కూడా సక్రమంగా అందుతున్నాయి. **ఆమని (గోపనపల్లి**



ఈ పథకం కింద పది ఊర్ల ప్రజలకు కలిగే విధంగా నీటి సౌకర్యం మెరుగుపడుతోంది. చెరువు కింద పనులు చేయడం వల్ల నీటి నిల్వ సామర్థం పెరుగుతుంది. ఇది మా భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని భావిస్తున్నాము. **చంద్రకాంత మహేశ్వర (అపరాసుపల్లి)**



మేము ప్రతిరోజూ ఉపాధి హామీ పనులకు వస్తున్నాము. ఇక్కడ ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్ వంటి పనులు చేయడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతున్నాయి. బోర్లలో, మోటార్లలో నీరు బాగా వస్తోంది, దీనివల్ల మేము పంటలు బాగా పండించుకోగలుగుతున్నాము. పశువులకు కూడా నీరు అందుబాటులో ఉంటోంది."

**లక్ష్మీదేవి (ఉపాధి కూలీ)"**

# అభివృద్ధి పనులు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి





**బద్వేలు అర్బన్, మే 11, ప్రభాతవార్త:**

పట్టణంలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ జివి సుబ్బారెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఆర్డీవో చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, బద్వేల్ అర్బన్ ఎస్ఐ చిరంజీవిలకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జివి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు నిబంధనల మేరకు టెండర్లు దక్కించుకుని పనులు ప్రారంభించినట్లు తెలిపారు. అయితే క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్న సమయంలో కొంతమంది వ్యక్తులు ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాచుపల్లి కృష్ణారెడ్డి, షేక్ జహంగీర్ భాషా, కొంకుల రాంబాబు, సిమెంట్ షరీఫ్, పఠాన్ మోలాలి, ట్రావెల్స్ రసూల్, బిజివేముల చంద్రశేఖర్ రెడ్డి, శివరాం రెడ్డి, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో కడప నగరం

### 60 లక్షలతో సి.సి రోడ్డు పనులు ప్రారంభం..



**కడప మే 11, ప్రభాతవార్త:**

నగర అభివృద్ధిలో భాగంగా 34వ డివిజన్‌లోని ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్ పక్కన నూతనంగా నిర్మించనున్న సి.సి రోడ్డు మరియు రిటర్నింగ్ వాల్ పనులకు భూమి పూజ నిర్వహించడం జరిగింది. రూ. 60 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ పనులను ప్రభుత్వ విప్ మరియు కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి, టిడిపి జోనల్ కోఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రతి డివిజన్‌లోనూ ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని తెలిపారు. నాణ్యతతో, నిర్ణీత కాల వ్యవధిలో ఈ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కూటమి కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మూల్యాంకన పారితోషికం చెల్లింపులో జాప్యం తగదు

**ఎడ్యుకేషన్ మే 11 ప్రభాతవార్త:**

పదవ తరగతి పరీక్షలు, మూల్యాంకన విధుల నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికాన్ని చెల్లించడంలో జాప్యం తగదని, చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు డిమాండ్ చేశారు.సోమవారం ఉదయం కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డిఇఓ షేక్ శంషుద్దీన్ ను కలిసి యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన వినతి పత్రం అందజేశారు. పదవ తరగతి విద్యార్థుల పరీక్షలు, మూల్యాంకనం పూర్తయి రెండు మాసాలు కావస్తున్నా, పరీక్షల విధులు నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంట్ అధికారులు, ఇన్విజిలేటర్స్ కు అలాగే మూల్యాంకన విధులు నిర్వహించిన చీఫ్ ఎగ్జామినర్స్, అసిస్టెంట్ ఎగ్జామినర్స్, స్పెషల్ అసిస్టెంట్లకు చెల్లించాల్సిన పారితోషికాన్ని చెల్లించకపోవడం తగదన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యా శాఖాధికారి స్పందించి తక్షణం చెల్లింపులకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ షంషుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి విడుదలైన బడ్జెట్ మేరకు తక్షణమే ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని, రెండు మూడు రోజుల్లోనే ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాలో జమ చేస్తామని, గత ఏడాదికి సంబంధించిన పరీక్షా విధుల పారితోషికం చెల్లింపుకు సంబంధించి బడ్జెట్ కొరకు ప్రభుత్వానికి లేఖ రాశామని, నిధులు రాగానే వాటిని కూడా చెల్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, ఎ.డి.దేవదత్తం, జె.వి.సుబ్బారెడ్డి, ఎస్.మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.





# ఇరుకైన సందులతో ఇబ్బందులు

### డ్రైనేజీలపై నిర్మాణాలతో వాహనదారులకు తప్పని ఇక్కట్లు

### చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు

**బద్వేలు, మే 11, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ అభివృద్ధిపై ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని పలువురు ప్రజలు పేర్కొంటున్నారు. పట్టణ నాలుగు రోడ్ల కూడలి మినహా ఇతర ప్రధాన రహదారులకు దగ్గరగా ఉండే సందులన్నీ ఇరుకుగా దర్శనమిస్తూ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలగజేస్తున్నాయి. ఇందులో భాగంగా ప్రధాన రహదారికి దగ్గరలో ఉన్న కృష్ణ కాంప్లెక్స్ సందులో డ్రైనేజీలపై నిర్మాణాలు చేపట్టడం, అలాగే అక్కడ షాపులలో ఎంతోమంది వ్యాపారాలు నిర్వహించుకుంటూ ఉండడంతో ఆ షాపుల వద్దకు వచ్చే వినియోగదారుల వాహనాలు నిలిచి ఉండడం వలన ఆ రహదారిలో కారు లాంటి ఏదైనా వాహనం వచ్చినా మిగతా వాహనాలు ఆగిపోవాల్సిందే, ఈ పరిస్థితి ఒక కృష్ణ కాంప్లెక్స్ సందుకే పరిమితం కాదు, దానికి దగ్గరలో ఉన్న ఆంజనేయ నగర్, శాస్త్రి నగర్, కోదండ రామ రైస్ మిల్లు పక్క సందు,ఆర్టీసీ బస్టాండు వెనుక వైపు,,, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో వీధులు ప్రధాన రహదారులకు దగ్గరగా ఉంటూ ఇరుకుగా ఉండటంతో ఆయా వాహనదారులు అటుగా వచ్చే ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. అసలు ఇలాంటి ఇరుకు నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆయా వీధులలో డ్రైనేజీ నిర్మాణాలతో పాటు, సజావుగా వాహన ప్రజల రాకపోకలు సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు

# వైకాపా హయాంలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యం

### గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం : టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు

**రాజంపేట, మే 11 ప్రభాతవార్త**

ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ హయాంలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమని,గ్రామాల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు. గ్రామాలలో కలసిగట్టుగా,సమన్వయంతో ఉంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సోమవారం మండలంలోని తాళ్లపాక,చవనవారిపల్లె గ్రామాలలో తెలుగుదేశం పార్టీ గ్రామసభ సమావేశాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ సర్పంచుల కాలం ముగిసిన కారణంగా ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలనలో,గ్రామాల్లోని టిడిపి నాయకుల సమన్వయంతో కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. త్వరలోనే ధోబి ఘాట్ సంబంధించి భవిష్యత్తులో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, కట్టుదిట్టంగా, పకడ్బందీగా నిర్మాణం అతి త్వరలోనే తెలియజేశారు. ఏ గ్రామంలో పర్యటించినా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపట్టిన రోడ్లు, మంచినీటి ట్యాంకులు తదితర అభివృద్ధి కార్యక్రమాలు కనిపిస్తున్నాయే,తప్ప గత వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా కానరాలేదని విమర్శించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఆయా గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు తెలియజేసి సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, అదేవిధంగా గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకే " తెలుగుదేశం పార్టీ గ్రామసభ నిర్వహిస్తున్నామని తెలియజేశారు.అంతకుముందు చవనవారిపల్లె పార్టీ గ్రామసభ భూమి ఆన్లైన్ సమస్యలు, పెన్షన్స్, తదితర అంశాలపై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బనరసయ్య నాయుడు, సింగల్ విండో చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, పోలి నీటి సంఘం చైర్మన్ నాగినేని నాగేశ్వరరావు నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు,మహిళా పార్లమెంట్ అధ్యక్షురాలు అనసూయదేవి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లికార్జున నాయుడు గొట్టిముక్కల పెంచలరావు,మాజీ సర్పంచ్ కోటయ్య నాయుడు,మండల క్లస్టర్ ఇంచార్జిలు కామినేని సతీష్ నాయుడు,దగ్గుబాటి వెంకటేశ్వర నాయుడు, వరదయ్య గారి పల్లె మాజీ సర్పంచ్ హరి,సొసైటీ డైరెక్టర్ పరశురాం నాయుడు,బీ.సీ నాయకులు రాజా, స్థానిక నాయకులు వెంకటసుబ్బయ్య, బూత్ కన్వీనర్లు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





శవనవారిపల్లె గ్రామసభలో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు,పాల్గొన్న ప్రజలు

# ఎస్పీ ఎదుట మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానం దరెడ్డి లొంగుబాటు

- పెద్ద దస్తగిరి హత్య కేసులో ఏ13గా నమోదు
- 'హత్యతో తనకు ఎలాంటి సంబంధం లేదు'
- అడ్వకేట్ నాగిరెడ్డి

**పులివెందుల, మే 11, ప్రభాత వార్త :**

కడప జిల్లా కేంద్రంలోని ఆలంఖాన్ పల్లికి చెందిన వైయస్సార్సీపీ నాయకుడు ,రియల్ ఎస్టేట్ వ్యాపారి పెద్ద దస్తగిరి హత్య కేసులో నిందితుడిగా ఉన్న నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్, వైఎస్సార్సీపీ నాయకుడు బండి నిత్యానందరెడ్డి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ షెల్కె నచికేత్



2వ పేజీలో

# సకాలంలో జీతాలు చెల్లించాలి



నిరసన తెలుపుతున్న కార్మికులు

**వాల్మీకిపురం, మే 11 ప్రభాతవార్త :**

వాల్మీకిపురం మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు గత రెండు మాసాలుగా జీతాలు ఇవ్వలేదని, సకాలంలో తమకు జీతాలు చెల్లించాలని పంచాయతీ కార్మికులు సోమవారం ఉదయం విధులు బహిష్కరించి నిరసనలు వ్యక్తం చేశారు. అనంరతం కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ జీతాల ఆలస్యంతో పాటు తమకు నాలుగు మాసాలుగా పీఎఫ్ పంచాయతీ వాళ్లు జమ చేయలేదని, అలాగే పంచాయతీ వారు ఇవ్వాల్సిన దుస్తులు, నూనె తదితర వస్తువులు సకాలంలో ఇవ్వలేదని వాపోయారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో మనోహర్రాజు, పంచాయతీ ఈవో రవీంద్రనాథ్ పంచాయతీ కార్యాలయానికి కార్మికులను పిలిపించుకుని వారితో చర్చలు జరిపి ఆలస్యం అవుతున్న కారణాలను తెలియజేయడంతో పాటు పెండింగ్లో ఉన్న జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని, సముదాయించడంతో వారు నిరసన కార్యక్రమానికి స్వస్థి చెప్పి విధులకు హాజరయ్యారు.

# ఆత్మవిశ్వాసంతో పాటు జీవన నైపుణ్యాలను పెంచుకోవాలి



బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాంకార్యక్రమంలో పాల్గొన్న అధికారులు,విద్యార్థినిలు

**వాల్మీకిపురం, మే 11 ప్రభాతవార్త:**

ప్రతిభావంతులయిన విద్యార్థినిలు సమాజంలో ఉన్నత స్థాయిలో రాణించాలంటే ఆత్మవిశ్వాసంతో పాటు జీవన నైపుణ్యాలనుమెరుగుపర్చుకోవాలని సీడీపీవో భారతి, ఎంపీడీవో మనోహర్రాజులు అన్నారు. పదోతరగతిలో 500 మార్కులు దాటిన విద్యార్థినిలతో సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బేటీ బచావో, బేటీ పడావో (బాలికను రక్షిద్దాం బాలికను చదివిద్దాం) కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హాజరైన విద్యార్థులను ఉద్దేశించి ఎంఈవో వెంకటలక్ష్మి మాట్లాడుతూ భవిష్యత్తులో అమ్మాయిలందరూ ఉన్నతస్థాయికి ఎదగాలంటే పదోతరగతి మొదటిమెట్టు అని, ఏ రంగంపై ఆసక్తి ఉంటే అలాంటి రంగాన్ని గుర్తించి జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్ రెడ్డి , సూపర్వైజర్లు రోహిణి, భానులక్ష్మి, విద్యార్థినిలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారులు ఆదేశాలు తప్పక పాటించాలి

## తహసిల్దార్ శివకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్ శివకుమార్

**పీలేరు మే 11 ప్రభాతవార్త:**

రాష్ట్ర పరిధిలో ప్రభుత్వం ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు ఉండటంతో రాష్ట్రంలో జిల్లా పరిధిలో డివిజన్ పరిధిలో ఉన్నతాధికారులకు స్థానిక ప్రజలు సమస్యలపై అర్జీలు సమర్పించిన వాటిపై తక్షణము స్పందించకుంటే సిబ్బందిపై తగు చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారి ఆదేశాలు తప్పక పాటించాలని సూచించారు. అలా పాటించిన వారిపై క్రమశిక్షణ కింద చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో అందజేసేందుకు కూడా సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మురుగయ్య విలేజ్ రెవెన్యూ అధికారులు హేమంత్ నాయక్ ,వెంకటేష్, రెడ్డి శేఖర్, సుధాకర్ సుధాకర్ బాబు, ప్రసాద్ బాబు, ఎల్లప్ప అజయ్ కుమార్,ఏ ఎస్ ఓ రెడ్డప్ప నాయుడు ,మండల సర్వే రెడ్డి శేఖర్ సిబ్బంది శిరీష, బావాజీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రోసు గోల్డ్ మెడల్ విజేతలు వీరే

**మదనపల్లి మే 11 ప్రభాతవార్త:**

అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రోసు గోపాలయ్య మెమోరియల్ గోల్డ్ మెడల్కు ఎంపికైన ఇంటర్మీడియట్, పదవ తరగతి విద్యార్థుల జాబితాను ఆ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండపల్లి వెంకటరమణ, ఎమ్. వెంకటరమణలు సోమవారం ప్రకటించారు. మే 24వ తేదీ నెల్లూరులోజరిగే కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు చేతులమీదుగా గోల్డ్ మెడలను అందించనున్నట్లు వారు తెలిపారు. పదవతరగతిలో సి చరిత గోల్డ్ మెడల్కు ఎంపిక కాగా జి.కీర్తిశ్రీ, పి.పర్ణిక, జి.అభిషేక్లు పోత్సాహక బహుమతులకు ఎంపికయినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్లో కేమోక్షిత గోల్డ్ మెడల్కు ఎంపిక కాగా, ఎన్.రెడ్డి పర్ణిక, వి.అశ్వినిలు ప్రోత్సాహకబహుమతులకు ఎంపికైనట్లు వారు తెలిపారు.గాండ్ల కుల సంక్షేమంలో భాగంగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమ కులస్తులలో ఎక్కువ మార్కులు సాధించిన వారికి ఈ బహుమతులు ప్రతి ఏటా ఇస్తున్నట్లు వారు తెలిపారు.

# భేటీ బచావో బేటి పడావో విద్యార్థులకు డాక్యుమెంటేషన్ ఫైల్స్ బహూకరణ



**పెద్దమండెం మే 11 ప్రభాతవార్త**

బేటి పడావో బేటి బచావో నినాదంతో సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలో పాఠశాలల్లో ఉత్తీర్ణులై 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు డాక్యుమెంటేషన్ ఫైల్స్ ను బహుమతిగా అందించారు విద్యార్థులు చక్కగా చదివి తమ భవిష్యత్ కార్యాచరణనీ సాధించుకోవాలన్నారు ఈ ఈ కార్యక్రమం పెద్దమనన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఫోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు ముఖ్య అతిథులుగా ఎంఈఓలో మనోహర్ రామకృష్ణ డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు నౌజియాబేగం ప్రభావతి డాక్టర్ హరివర్మ ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

# పక్క రాష్ట్రాల నుండే కాదు, పక్క జిల్లాల నుండీ పీలేరుకు మద్యం తరలింపు!

## బెల్ట్ షాపుల మాఫియాపై ఉక్కుపాదం మోపాలి : సిపిఐ

**మదనపల్లి మే 11 ప్రభాతవార్త :**

పీలేరు నియోజకవర్గంలో విచ్చలవిడిగా నడుస్తున్న అక్రమ బెల్ట్ షాపులపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్ ఈరోజు అన్నమయ్య జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా టి.ఎల్. వెంకటేష్ మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గం ఇప్పుడు బెల్ట్ షాపులకు అడ్డాగా మారింది. ఇక్కడ జరుగుతున్న అతిపెద్ద దోపిడీ ఏంటంటే, ..పక్క ప్రాంతాలైన తిరుపతి, చిత్తూరు, మదనపల్లె, బంగారుపాళ్యం నుండే కాకుండా కర్ణాటక సరిహద్దుల నుండి కూడా అక్రమంగా మద్యాన్ని పీలేరుకు తరలించి.. గల్లీగల్లీలో బెల్ట్ షాపులు పెట్టి అమ్ముతున్నారు. లైసెన్స్ ఉన్న షాపుల్లో ఎమ్మార్పీ కన్నా 50 ఎక్కువకు అమ్మితే, ఈ బెల్ట్ షాపుల్లో అయితే దోపిడీకి అడ్డే లేదు. రాత్రి 10 దాటినా, తెల్లవారుజామున 4కి కూడా మద్యం దొరుకుతోంది. ఇదంతా ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులకు తెలిసే జరుగుతోంది. నెలమామూలు అందితే చాలు, ఎన్ని బెల్ట్ షాపులైనా నడిపించుకునే దుస్థితి.. నెలకొంది. ప్రభుత్వం టెండర్ల రేట్లు విపరీతంగా పెంచడం వలన వ్యాపారులు ఆ భారాన్ని పేద ప్రజలపై వేస్తున్నారు. రోజుకు 500 సంపాదించే కూలీ, ఆ డబ్బంతా బెల్ట్ షాపులోనే తగలేస్తున్నాడు. దీనివలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. పిల్లల చదువులు, ఇంట్లో పూట గడవడం కష్టంగా మారింది.పక్క జిల్లాల నుండి పీలేరుకు జరుగుతున్న మద్యం అక్రమ



రవాణాను వెంటనే అరికట్టాలి. చెక్పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేయాలి. . క్షేత్రస్థాయిలో తక్షణ దాడులు చేసి బెల్ట్ షాపులను సీజ్ చేయాలి. ఒక ప్రాంతంలో బెల్ట్ షాప్ నడుస్తుంటే ఆ ప్రాంత ఎక్సైజ్, పోలీస్ అధికారులను బాధ్యులను చేసి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ మద్యం విధానాన్ని పునఃసమీక్షించి పేదవాడిపై భారం పడకుండా చూడాలి. జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే, ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం. పేదల సంసారాలతో చెలగాటమాడితే సహించేది లేదు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పెద్దిరెడ్డి కవితా రెడ్డి, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

## ప్రజాదర్బార్ పాల్గొన్న ఎమ్మెల్యే షాజాహాన్ బాషా

**రామసముద్రం మే 11 ప్రభాతవార్త :**

ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలంలోని వివిధ గ్రామాల వచ్చిన ప్రజలతో వినతులను స్వీకరించారు, ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను తెలపాలని కోరారు, అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు, స్వీకరించిన వినతులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయాడమే మన ప్రభుత్వ లక్ష్యం అని, గ్రామాల్లో పారిశుద్యం పనులు చేపట్టాలని, గ్రామాల్లో నీటి సమస్యలు ఉండరాదని, డ్రైనేజి పనులు చేపట్టాలని, విద్యుత్ సమస్యలు ఉండరాదని, ముఖ్యం గా రెవిన్యూ సమస్యలపై ఎక్కువ ద్రుష్టి పెట్టాలని, పేద ప్రజలకోసం ప్రభుత్వ ఆసుపత్రిలో సకాలంలో వైద్యం అందించాలని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పంచాయతీ కార్యదర్శులు ముందుండాలని ప్రతి రోజు రెండు గ్రామాల్లో పర్యటన చేసి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు, ఉపాధి హామీ ఏపిఓ మాధవిని ఉపాధి హామీ గురించి విషయాలు అడిగి తెలుసుకున్నారు, మండలంలో రైతులకు 1200 జాబ్ కార్డులు మంజూరు చేసామన్నారు, జిల్లా లోనే మొదటి స్థానంలో మండలం ఉన్నదని ఆమెకు ఎమ్మెల్యే శాలువ కప్పి అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు తిప్పన్న, మాజీ జడ్పీటీసీ మునివెంకటస్వామి, సీతారామస్వామి,



పెద్దిరెడ్డి, కృష్ణం రాజు,చిన్ను స్వామి,గబ్బురి బదిరీ నాథ్,రూపేష్ రెడ్డి,రాజేష్ స్వామి,నడింపల్లె రమేష్,బోయవీధి రమణ,మహేష్ రెడ్డి, జావెద్, మోడల్ స్కూల్ చైర్మన్ బాలాజీ, టిడిపి మహిళా అధ్యక్షురాలు భూలక్ష్మి, వాహీద్ వేణుగోపాల్, బిసి నాయకులు రెడ్డెప్ప, పూజారి గంగప్ప,ఊలపాడు శ్రీనివాసులు,చాంద్ బాషా,చమ్మలు,అధికారులు తాహిసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్,ఎస్సై హృషికేశవ రెడ్డి,ఏ ఈ మస్తాన్ వల్లి, ఆర్ ఐ వసీమ్,డాక్టర్ లు జాహ్నవి ఉషా,ఎంపిడిఓ 2 కృష్ణవేణి,ఏ పి ఎం సాంబశివ,ఏపీఓ మాధవి, వ్యవసాయ అధికారి జాఫర్,రెవిన్యూ అధికారులు,పంచాయతీ సెక్రటరీలు ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి కుమారుడు ఆఫ్రికాలో గుండెపోటుతో మృతి



శ్రీకాంత్ రెడ్డి(ఫైల్ ఫోటో)

**పెద్దమండెం మే 11 ప్రభాతవార్త**

కలిచర్ల మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి కుమారుడు శ్రీకాంత్ రెడ్డి 35 సోమవారం ఉదయం ఆఫ్రికాలో గుండెపోటుతో మృతి చెందినట్లు ప్రసాద్ రెడ్డి తెలిపారు 2014లో ఆఫ్రికాలోని కాంగో పట్టణంలో ఉద్యోగరీత్యా విధులు నిర్వహిస్తూ ఉన్నాడు అతనికి భార్య ఒక కుమార్తె ఉన్నారు అయితే సోమవారం గుండెపోటు రావడంతో అకస్మాత్తుగా మృతి చెందడం చాలా బాధాకరం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కల్చర్లలో శ్రీకాంత్ రెడ్డి మృతి తీరని లోటని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు దీంతో గ్రామంలో విషాద సాయిలు అలముకున్నాయి మృతదేహం రావడానికి సుమారు నాలుగు రోజులు పట్టొచ్చుని తరువాత అంత్యక్రియలు చేయడం జరుగుతుందని తెలిపారు.

# జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో శ్రీ భువన విద్యాలయం విద్యార్థి ప్రతిభ



**పీలేరు, మే 11 ప్రభాతవార్త:**

జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష 2026లో అర్హత సాధించి, మదనపల్లి, వలసపల్లి నవోదయ కాలేజ్ యందు ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో ప్రవేశం పొందిన పీలేరు శ్రీ భువన విద్యాలయం స్టూడెంట్ ను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా శ్రీ భువన విద్యాలయం కరెస్పాండెంట్ జి. ఉమారమాదేవి ప్రిన్సిపాల్ ఏ. గుణలక్ష్మీ హర్షం వ్యక్తం చేస్తూ శి. మొహమ్మద్ ఆరీఫ్ సాధించిన ఈ విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి జాతీయ స్థాయి పరీక్షలో ప్రతిభ కనబరిచిన శి. మొహమ్మద్ ఆరీఫ్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శి. మొహమ్మద్ ఆరీఫ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇతర రాష్ట్రాల కార్మికుల వివరాల నమోదు తప్పనిసరి:అర్బన్ సీఐ



**పీలేరు, మే 11 ప్రభాతవార్త:**

పీలేరు పట్టణంలో ఉంటున్న ఇతర రాష్ట్రాల కార్మికుల వివరాల నమోదు తప్పనిసరి అని పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరలతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పీలేరు పట్టణంకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి న కార్మికుల వివరాలు నమోదు చేసి రెండు రోజుల్లోపు స్థానిక పోలీస్ స్టేషన్లో హాజరు పరచాలని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు, హోటళ్లు, లాడ్జిలు, ఇటు బట్టీల, గోదాముల, వ్యాపార సంస్థల యజమానులు తమ వద్ద పని చేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికుల పూర్తి వివరాలు రెండు మూడు రోజుల్లోపు పోలీస్ స్టేషన్లో సమర్పించాలని తెలిపారు. లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాల నివారణకు ఇతర రాష్ట్రాల కార్మికులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. పోలీసుల తనిఖీల్లో కార్మికుల వివరాలు తేడా వస్తే సంబంధిత యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తిరుపతి గంగమ్మ జాతర మహోత్సవంలో మాతంగి వేషధారణలో అమృత్ తేజ

**పీలేరు మే 11 ప్రభాతవార్త:**

తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా యువ ఉపాధ్యక్షులు అమృతేజ భక్తితో మాతంగి వేష దారణ చేసి ఆశ్చర్యపరిచారు. అలాగే సాంప్రదాయం, భక్తి, సంస్కృతికి ప్రతీకగా నిలిచే గంగమ్మ తల్లి జాతరలో మాతంగి వేషం ధరించి అమ్మవారిపై తన భక్తిని చాటుకున్నారు. ప్రజల ఆచారాలు, సంప్రదాయాలను గౌరవిస్తూ యువతలో సంస్కృతి పరిరక్షణపై అవగాహన కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగుతాను" అమృత్ తేజ.

# బెల్ట్ షాపుల మాఫియాపై ఉక్కుపాదం మోపాలి : సిపిఐ



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**పీలేరు మే 11 ప్రభాతవార్త:**

పీలేరు నియోజకవర్గంలో విచ్చలవిడిగా నడుస్తున్న అక్రమ బెల్ట్ షాపులపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్.. ఈరోజు అన్నమయ్య జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం టి.ఎల్. వెంకటేష్ మీడియాతో మాట్లాడుతూ "పీలేరు నియోజకవర్గం ఇప్పుడు బెల్ట్ షాపులకు అడ్డాగా మారింది. ఇక్కడ జరుగుతున్న అతిపెద్ద దోపిడీ ఏంటంటే, పక్క ప్రాంతాలైన తిరుపతి, చిత్తూరు, మదనపల్లె, బంగారుపాళ్యం నుండే కాకుండా కర్ణాటక సరిహద్దుల నుండి కూడా అక్రమంగా మద్యాన్ని పీలేరుకు తరలించి.. గల్లీగల్లీలో బెల్ట్ షాపులు పెట్టి అమ్ముతున్నారు. లైసెన్స్ ఉన్న షాపుల్లో కన్నా ..50 ఎక్కువకు అమ్మితే, ఈ బెల్ట్ షాపుల్లో అయితే దోపిడీకి అడ్డే లేదు. రాత్రి 10 దాటినా, తెల్లవారుజామున 4కి కూడా మద్యం దొరుకుతోంది. ఇదంతా ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులకు తెలిసే జరుగుతోంది. నెలమామూలు అందితే చాలు, ఎన్ని బెల్ట్ షాపులైనా నడిపించుకునే దుస్థితి నెలకొంది. ప్రభుత్వం టెండర్ల రేట్లు విపరీతంగా పెంచడం వలన వ్యాపారులు ఆ భారాన్ని పేద ప్రజలపై వేస్తున్నారు. రోజుకు 500 సంపాదించే కూలీ, ఆ డబ్బంతా బెల్ట్ షాపులోనే తగలేస్తున్నాడు. దీనివలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. పిల్లల చదువులు, ఇంట్లో పూట గడవడం కష్టంగా మారింది. జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే, ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం. పేదల సంసారాలతో చెలగాటమాడితే సహించేది లేదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పెద్దిరెడ్డి కవితా రెడ్డి సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి నాయకులు కట్ట దొరస్వామి నాయుడు జన్మదిన వేడుకలు



**మొలకలచెరువు, మే 11, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మొలకలచెరువులో టిడిపి టీఎస్ఎన్వి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట దొరస్వామి నాయుడు జన్మదిన వేడుకలు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహిం చారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి భారీ సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి వేడుకలను విజయ వంతం చేశారు. పార్టీ జెండాలు, నినాదాలతో మొలకలచెరువు ప్రాంతం పసుపు మయంగా మారింది. స్థానిక మూడు రోడ్ల కూడలిలో భారీ కేక్ కోసం నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం మూడు రోడ్ల కూడలి నుంచి కేజీఎన్ కళ్యాణ మండపం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కట్ట దొరస్వామి నాయుడు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం, పండ్ల పంపిణీ, సేవా కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, బండి ఆనంద్, తంబళ్లపల్లి జనసేన ఇంచార్జ్ సాయినాథ్, జనసేన నాయకులు ఎం. ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్ర, రాజంపేట పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి పటాన్ ఖాదర్ ఖాన్, టిడిపి నాయకులు అగ్రహారం కాలేశా, ఊరగాయల రామచంద్ర, కట్ట హరినాథ్, వెంకటస్వామి, కేశవులు, రామాంజులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



ప్రమాద స్థలంలో మృతి చెందిన చంద్రశేఖర్ రెడ్డి

**పీలేరు, మే 11, ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని కలకడ మండలంలో సోమవారం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మండలంలోని మల్లవరం వాండ్ల పల్లికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. చంద్రశేఖర్ రెడ్డి తన రాయల్ ఎన్ఫీల్డ్ బైక్పై కదిరాయ చెరువు నుంచి బంతలవారిపల్లి వైపు వెళుతు ప్రమాదానికి గురయ్యాడు.ప్రయాణిస్తున్న సమయంలో బైక్ అకస్మాత్తుగా అదుపుతప్పి రోడ్డు పక్కనున్న సూచికరాయిని బలంగా ఢీకొట్టింది. ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు గమనించి సహాయం చేయడానికి చేరుకునేలోపే చంద్రశేఖర్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది.ఘటన సమాచారం అందుకున్న వెంటనే కలకడ ఎస్సై రామాంజులు సిబ్బందితో కలిసి ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.అనంతరం కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుడు ఆకస్మికంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగి పోయారు.గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికులు రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని సూచిస్తున్నారు.

## గాయపడ్డ నిరంజన్రెడ్డిని పరామర్శించిన హరిబాబు



నిరంజన్రెడ్డిని పరామర్శిస్తున్న హరిబాబు యాదవ్

**చౌడేపల్లి, మే 11 ప్రభాతవార్త**

విద్యుత్షాక్కు గురై గాయపడ్డ నిరంజన్రెడ్డిని పుంగనూరు నియోజకర్గ బిసివై పార్టీ కన్వీనర్ హరిబాబు యాదవ్ పరామర్శించారు. మండలంలోని పరికిదొన పంచాయతీ కంపల్లికి చెందిన నిరంజన్రెడ్డి లద్దిగం విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో ప్రమాదవశాత్తు షాక్కు గురై బెంగళూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈక్రమంలో హరిబాబు యాదవ్ పరామర్శించి, మెరుగైన వైద్యమందించాలని వైద్యులకు సూచించారు. నిరంజన్రెడ్డి కుటుంబానికి అండగా వుంటామని భరోసా ఇచారు. బిసివై పార్టీ నాయకులు పరామర్శించిన వారిలో వున్నారు.

## వెంకటేష్ కుటుంబానికి అండగా వుంటా : గువ్వల



నివాళులర్పిస్తున్న గువ్వల రమేష్రెడ్డి

**చౌడేపల్లి, మే 11 ప్రభాతవార్త**

గుండెపోటుతో మృతి చెందిన తేదేపా కార్యకర్త వెంకటేష్ కుటుంబానికి అండగా వుంటామని మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్రెడ్డి (చిట్టి) అన్నారు. సోమవారం మృతుడు వెంకటేష్ అంత్యక్రియల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా పూల మాలలేసి నివాళులర్పించారు. మట్టి ఖర్చులకు గాను మృతుడు భార్య సుమిత్రకు ఆర్థికసాయమందించారు. అదే విధంగా వెంకటేష్ స్నేహితుడు మంజునాథ్ అతని మిత్ర బృందం ఆర్థిక సాయం చేసారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకుడు శ్రీధర్రాజు(గిరి), తదితరులు పాల్గొన్నారు.

# నేడు కమలాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి

**చౌడేపల్లి, మే 11 ప్రభాతవార్త**

హనుమాన్ జయంతి ఉత్సవాలను ఈనెల 12న కమలాంజనేయస్వామి ఆలయంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం గంగపూజ, మూల విరాట్కు ఫలపంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, ఆకుపూజ రాత్రి ఆశాక దీపారాధన, గ్రామోత్సవం వంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# దూదర్శిని కలిపింది ఇద్దరిని మూవీకి పుష్ప సుకుమార్ ఆశీస్సులు



**గాలివీడు. మే 11: ప్రభాతవార్త.**

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ గాలివీడు మండలం బోరెడ్డిగారి పల్లి గ్రామంలో.. ఆయన సొంత వ్యవసాయం భూమిలో రెండున్నర ఎకరాల భూమిలో దర్శకుడు సుకుమార్ రూపాన్ని వచ్చేటట్లు వరి పంటతో సాగు చేశారు. దాదాపు 50 రోజుల వ్యయప్రయాసలతో.. ఆ పంటను సుకుమార్ రూపానికి తీసుకువచ్చాడు. ఇలా అభి మానాన్ని చాటుకున్న సువీక్షిత్ నాడు అందరి దృష్టిని ఆకర్షించి హాట్ టాపిక్గా మారాడు. ఈ సాగుచేసిన పంట భూమిని ఆ రూపానికి తీసుకువచ్చిన తర్వాత.. డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించడంతో పాటు..సుకుమార్ పేరు మీద ఓ ప్రత్యేక పాటను రెడీ చేశాడు. సుకుమార్ రూపంతోపాటు.. పుష్ప2 అని కూడా వరిసాగు చేయడం..అటు అల్లు అర్జున్ అభిమానులను ఆకట్టుకున్నది. నాడు ఈ సాంగ్ను, వీడియోను చూసిన సుకుమార్ నా నోట మాట రావడం లేదు.. నా కళ్లు చెమర్చాయి. ఓ మనిషి మీద ఇంత అభిమానం ఉంటుందా?. అంటూ అందరి సమక్షంలో సువీక్షిత్ని అభినందించారు. దర్శకుడు పుష్ప, పుష్ప2 చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అందరి ప్రశంసలు అందుకున్న బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ " ఈ సినిమా హీరో సువిక్షిత్ నా రూపం వచ్చేటట్లు వరిపొలంలో ఫామింగ్ చేశాడు. నాకు అప్పట్నుంచి పరిచయం ఉంది. తనకి సినిమా అంటే పాషన్. సాంగ్ చాలా బాగుంది.దూరదర్శిని సినిమా పెద్ద సక్సెస్ కావాలి. ఈ సినిమా అందరికి మంచి విజయం అందించాల్లి అన్నారు. మే 15న దూరదర్శిని కలిపింది ఇద్దరిని అనే ఉపశీర్షిక తో వస్తున్న మూవీ హీరో సువిక్షత్ను ఆదివారం తన నివాసంలో ఆశీర్వదించి గుండెలకు హత్తుకున్నారు.

# మహిళా సంఘాల రుణాల పంపిణీలో కీలక పాత్ర : ఏపీఎం గంగాధర్



**తంబళ్లపల్లె మే 11 ప్రభాతవార్త :**

మండలంలోని మహిళా సంఘాలకు రుణాల పంపిణీలో సంఘ మిత్రలు, వివో సభ్యులు కీలక పాత్ర పోషించాలని ఏపిఎం గంగాధర్ సూచించారు. సోమవారం జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలలోని మహిళా సంఘాల కు రుణ సౌకర్యం కల్పించి వారికి విభిన్న వ్యాపారాలు, మినీ పరిశ్రమలు, కోళ్ల పెంపకం, ప్రకృతి వ్యవసాయం తో జీవనోపాదుల వార్షిక ప్రణాళిక బద్ధంగా ఆర్థికంగా ఎదగడానికి సహకరించాలన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకులు, శ్రీనిధి, వివోలు, పొదుపు ల నుండి రుణాలు పొంది సకాలంలో చెల్లించడానికి వారికి ఆర్థికపరమైన సూచనలు సలహాలు చేయాలని సూచించారు. ఈ సమీక్షలో ఐకెపి మండల అధ్యక్షురాలు రామలక్ష్మమ్మ, సీసీలు రమణ, కత్తి నరసింహులు, ఆదిలక్ష్మి, కృష్ణారెడ్డి, మండలంలోని సంఘ మిత్రలు, వివో లీడర్లు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల పునరుద్ధరణకు భగీరథ యత్నం

**పులివెందుల, మే 11 , ప్రభాతవార్త :**

లింగాల మండలంలోని గుణకనపల్లె, రామానుం తలపల్లె, చిన్నకుడాల గ్రామాల్లో అడుగంటిన భూగర్భ జలాలను పునరుద్ధరించేందుకు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి భగీరథ యత్నానికి శ్రీకారం చుట్టారు. రైతులు ఎదుర్కొంటున్న సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ఆయన స్వంత నిధులతో ప్రత్యేక కార్యక్ర మాన్ని ప్రారంభించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పిబిసి పైప్‌లైన్ ద్వారా వచ్చే నీటిని కొత్తగా తవ్వించిన బోర్లలోకి మళ్లించి భూగర్భ జలాలను రీఛార్జ్ చేసే వినూత్న విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ ప్రక్రియ ద్వారా గ్రామాల్లో భూగర్భ జలమట్టాలు పెరిగి రైతులకు భవిష్యత్తులో ప్రయోజనం కలుగుతుందని అధికారులు, రైతులు ఆశాభా వం వ్యక్తం చేస్తున్నారు. గ్రామా ల రైతులు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను పులి వెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ బీటెక్ రవి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించినట్లు తెలిపారు. తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ఆదేశాల మేరకు గడ్డం అమర్నాథ్ యాదవ్ స్వయంగా గ్రామాల్లో పర్య టిస్తూ పనులను క్షేత్రస్థా యిలో పరిశీలిస్తున్నారు. ఈ భూగర్భ జలాల పునరుద్ధరణ కార్యక్రమం విజయ వంతమైతే గుణకనపల్లె, రామా నుం తలపల్లె, చిన్నకుడాల గ్రామాల రైతులకు సాగునీ టితో పాటు తాగునీటి సమస్యకు కూడా శాశ్వత ఉపశమనం లభించే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



పనులను పరిశీలిస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్

## ప్రజా వినుతులను స్వీకరించిన అదన కమిషనర్

**కడప కార్పొరేషన్ మే 11 ప్రభాతవార్త:**

ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని కడప కార్పొరేషన్ అదిరపు కమిషనర్ భావన అన్నారు. సోమవారం కడప అదనపు కమిషనర్ భావన ప్రజల నుంచి వినిధులు స్వీకరించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కూచిపూడి రాకేష్ చంద్ర, సెక్రెటరీ నర్సారెడ్డి, ఎస్ ఈ చెన్నకేశవరెడ్డి, ఈ ఈ అన్నారెడ్డి విజయ్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సౌదాగిరి డాక్టర్. రమేష్ కుమార్, రెవిన్యూ ఆఫీసర్లు కన్నయ్య, రాజశేఖర్, మేనేజర్ విజయ్ కుమార్‌గౌడ్, టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం



**సిద్ధవటం మే 11 ప్రభాతవార్త**

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎస్ఐ హారిక తెలిపారు మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద సోమవారం సాయంత్రం మండల ఎస్సై హారిక విస్తృత వాహనాలు తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ప్రమాదవశాత్తు ఏదైనా జరిగినప్పుడు హెల్మెట్ మీ ప్రాణాలను కాపాడుతుందని వాహనదారులకు తెలిపారు ద్విచక్ర వాహనదారునికి లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని అవగాహన లేకుండా వాహనాలను నిలపరాదని హైవే రోడ్డుపై ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ హారిక తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.



పెండ్లిమర్రి మండలంలోని ఇటీవల పదవ తరగతి ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యాలలో కమలాపురం నియోజకవర్గ ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను కైవసం చేసుకున్న విద్యార్థులకు పాటు బహుమతిని అందించి అభినందించడం జరిగింది

## మాతృత్వ సురక్షిత అభియాన్ పరీక్షలు



**సుండుపల్లె, మే 11,ప్రభాతవార్త:**

మండలపరిధిలోని రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పిఎంఎస్ఏంఎ ప్రోగ్రాం లో భాగంగా డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గర్భవతులకు పరీక్షలు జరిపి అనంతరం అవసరం అయినా వారికీ స్కానింగ్ కు రెఫర్ చేయడం జరిగినది. గర్భవతులకు అవగాహనా కల్పిస్తూ ప్రతి ఒక్కరు గర్భం నిలిచినా వెంటనే నమోదు చేసుకోవాలని, వెంటనే రెండు మోతదుల గర్భం వాయువు రాకుండా టీకాలు వేసుకోవాలని, ప్రతి గర్భవతి మంచి పౌష్టికహారం తీసుకోవాలని, తప్పనిసరిగా ఆకుకూరలు, పాలు, గుడ్లు, తీసుకోవాలని. ప్రతి ఒక్కరు ప్రభుత్వ హాస్పిటల్ నందు కాన్పు కావాలని తెలియజేయడం జరిగింది. వచ్చిన 35 మంది గర్భవతులకు మడితాడు గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి మరియు సుబ్బరాజా ఆధ్వర్యంలో వచ్చిన గర్భవతులకు భోజనవసతి ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లోడాక్టర్ రూబీన ఏంపిహెచ్ఇఒ. వీర నారాయణ సూపర్‌వైజర్ పార్వతమ్మ సిహెచ్ఒలు, ఎఎన్ఏంలు, ఆశాలు, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్స్ పాల్గొన్నారు.

# పదవ తరగతి టాపర్లకు ప్రతిభా పురస్కారాలు

**బద్వేలు అర్బన్, మే 11, ప్రభాతవార్త**

బద్వేల్ పట్టణ అభివృద్ధి సొసైటీ ఆధ్వర్యంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. అందులో భాగంగా సోమవారం బద్వేల్ పట్టణంలో జరిగిన కార్యక్రమానికి సభాధ్యక్షులు బద్వేలు గురుమూర్తి అధ్యక్షత వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 202526 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించిన తొలి మూడు స్థానాల టాపర్లైన 15 మంది విద్యార్థులకు నగదు రూ.1000, మెమెంటో, ప్రశంసాపత్రం మరియు స్వీట్ బాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను ప్రోత్సహించడంలో భాగంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానిస్తున్నామని తెలిపారు. దేశంలోని అనేక మంది మేధావులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివారని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. మార్కారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు అలవరచుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోగలరని అన్నారు. మున్సిపల్ కమిషనర్ వి.వి. నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథులతో పాటు కార్యక్రమానికి సహకరించిన వారిని దుశ్శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమంలో సొసైటీ సలహాదారు పెద్దిరెడ్డి చెన్నకృష్ణారెడ్డి, కోశాధికారి పి. శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యక్షులు డా. కృష్ణ, ఎం. శ్రీనివాసులు, గనుమంతు వెంకట రాజేష్ కుమార్, ఎస్.ఎ. సత్తార్, పడిగె వెంకటరమణ, షేక్ అన్వర్ బాష, లైబ్రేరియన్ ఓ. లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ముదిరెడ్డి పల్లెలో నూతన విగ్రహ ప్రతిష్ట



**కలసపాడు, మే 11 ప్రభాతవార్త:**

మండలంలోని ముదిరెడ్డి పల్లెలో పోలేరమ్మ, పోతురాజు ,సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శిఖర కలశ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఉదయం గణపతి పూజ, రక్షాబంధనం, వాస్తు మండలారాధన, నవగ్రహ మండలాధారణ, అభిషేకము, తీర్థ ప్రసాదము ఇతర కార్యక్రమాలను పూజారి రమణయ్య స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మంగళవారం ఉదయం నవగ్రహ హోమం ,వాస్తు హోమం, చండీ హోమం నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. బుధవారం సీతారామ శాంతి కళ్యాణం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నామని పురోహితుడు వారణాసి వెంకట రమణయ్య తెలిపారు. కావున గ్రామంలోని యావన్మంది భక్తాదులు అందరూ వచ్చి అమ్మవారి అనుగ్రహం పొంది భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని కోరారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

**దువ్వూరు, మే 11, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులోని రసాయనిక ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి సోమవారం తనిఖీ చేశారు. దుకాణాలలో ఎక్కువగా యూరియా, డిఏపి ఉన్న చోట్ల వాటి నిల్వలను ఆయన పరిశీలించారు. దువ్వూరు ప్రాథమిక సహకార సంఘంలో ఉన్న యూరియా నిల్వలను పరిశీలించి వాటి అమ్మకాలు ఏ విధంగా చేస్తున్నారు, రసీదులు ఎలా వేస్తున్నారనే విషయాలపై పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం యూరియా, డిఏపి ఎక్కువగా విక్రయాలు జరిగాయని వాటికి సంబంధించి నివేదికలు అందజేయాలని కోరడంతో వాటిపై పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మార్చి, ఏప్రిల్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా యూరియా, డిఏపి ఎక్కువగా విక్రయించడంతో వీటిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. రైతులు అవసరమైన మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని అనవసరంగా కొనవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు సహకార సంఘం అధ్యక్షుడు పోలు రామ్మోహన్ రెడ్డి, సీఈఓ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# అబద్దాలను నిజాలుగా వల్లె వేయడం రాచమల్లుకే చెల్లింది

### ఫైనాన్స్ వ్యవహారంలో ప్రశ్నించేందుకే కార్యాలయానికి వెళ్లా.... నల్ల బోతుల నాగరాజు

**ప్రొద్దుటూరు మే 11 ప్రభాతవార్త**

ఫైనాన్స్ ఉద్యోగి వ్యవహరించిన తీరు వల్లే ప్రశ్నించేందుకు కార్యాలయానికి వెళ్లాలని ఎవరి మీద ఎలాంటి దాడులకు కాదని ఈ వ్యవహారంలో అబద్దాలను నిజాలుగా వల్లె వేయడంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికే చెల్లిందని వాల్మీకి బోయ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు విమర్శించారు. సోమవారం తనిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫైనాన్స్ ఉద్యోగిని దుర్భాషలాడమే కాకుండా కార్యాలయానికి వెళ్లి దాడి చేశారన్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపణలను ఆయన ఖండించారు. 2024 లో తన ఇల్లును తాకట్టు పెట్టి ఫైనాన్స్‌లో రుణం తీసుకుంది వాస్తవమని రుణం తీసుకున్న సమయంలో సదరు ఉద్యోగి నాలుగు లక్షలు రూపాయలు లంచం అడిగారని అందుకు నిరాకరించడంతో సదరు ఉద్యోగి రుణం విషయంలో వేదింపులకు గురిచేయడమే కాకుండా మహిళలకు ఫోన్లు చేసి అసభ్యంగా మాట్లాడుతున్నారని తెలిపారు. తాము గత వైసిపి పాలనలో ఆస్తులు అమ్ముకుని రాజకీయాలు చేశామని కూటమి ప్రభుత్వం వచ్చిన ఇంతవరకు ఎలాంటి అక్రమ సంపాదనకు దిగలేదని తెలిపారు. రుణం చెల్లించే విషయంలో సదరు ఉద్యోగి తమపై వ్యవహరించిన తీరు వల్లే ప్రశ్నించేందుకు కార్యాలయానికి వెళ్లానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఈ వ్యవహారాన్ని రాద్ధాంతం చేస్తూ సీసీ ఫుటేజ్‌లు మీడియాకు ప్రదర్శించడం సమంజసంపా కాదన్నారు నిజంగా సిసి ఫుటేజ్ మరియు ఆడియో పూర్తిగా ప్రదర్శించకుండా కేవలం తమపై బురద జల్లే ప్రయత్నం రాచమల్లు చేయడం తగదన్నారు. గత వైసిపి పాలనలో ఉద్యోగులను బెదిరింపులకు గురి చేసిన సంగతి ప్రజలకు తెలుసు అన్నారు. ఐదేళ్ల అధికారంలో ఉండి ఆస్తులు కూడబెట్టిన రాచమల్లు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డిని ఆయన తనేడు నంద్యాల కొండారెడ్డిని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు 25 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి కుటుంబం ఎలాంటి అవినీతికి పాల్పడలేదు అనడానికి వారి ఆస్తులే నిదర్శనమన్నారు. వారిపై కేవలం ఉనికి కోసం బుడగగలడమే పనిగా రాచమల్లు పెట్టుకున్నారని విమర్శించారు ఇప్పటికైనా ఇలాంటి అబద్ధాలు మానుకోవాలని ఆయన సూచించారు. జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు నుండి కుటుంబంపై రాచమల్లు చేసిన విమర్శలపై ఆయన మండిపడ్డారు. నీతి నిజాయితీతో పరిపాలన కొనసాగిస్తున్న నంద్యాల వరదరాజులరెడ్డిని నంద్యాల కొండారెడ్డి ని విమర్శించే అర్హత రాచమల్లుకు లేదన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఎవరు అవినీతిపరులో ప్రజలకు తెలుసు అన్నారు ఐదేళ్ల వైసిపి పాలనలో ఆస్తులు కూడబెట్టింది రాచమల్లు కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా నంద్యాల వరదరాజుల కుటుంబంపై ఆరోపణలు మాని నియోజకవర్గంలో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధి పై సహేతుకమైన సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో టౌన్ బ్యాంకు అధ్యక్షులు బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి టిడిపి యువ నాయకులు దుర్గ రెడ్డి రఘునాథరెడ్డి బాబు తదితరులు పాల్గొన్నారు.




## మఠం దేవస్థానికి ఫ్రిజ్ వితరణ..



**బ్రహ్మంగారిమఠం మే 11 ప్రభాతవార్త**

మండల కేంద్రం లోని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నాగార్జున యాజమాన్యం వారు శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వాములవారి మఠంనకు సోమవారం మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారి చేతుల మీదుగా మంచినీటి ఫ్రిజ్ ను దేవస్థానముకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మఠాధిపతుల వారు స్వయంగా వేద పండితులతో పూజ కార్యక్రమాలు నిర్వహించి మేనేజర్ ఈశ్వరయ్య చారి సమక్షంలో ఫ్రిజ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం వేసవిని దృష్టిలో ఉంచుకొని భక్తులకు దాహార్తిని తీర్చడం కోసం మంచి నీటి ఫ్రిజ్ ను అందచేయడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది మఠం సిబ్బంది పాల్గొన్నారు.

# గండి వీరాంజనేయ స్వామిసన్నిధిలో ఎమ్మెల్సీ

**వేంపల్లి: మే 11 ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండి క్షేత్రంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీవీరాంజనేయస్వామి వారి కుంభాభిషేక మహోత్సవవాల సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, స్వామి వారిని దర్శించుకున్నారు. ఆదివారం చక్రాయపేట మండలం లో నీ గండి క్షేత్రం లో వెలసిన విరాంజనేయస్వామి పర్వదినాన ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్సీ కి, ఇన్చార్జికి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ పవనపుత్రుడి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. భక్తులకు అసౌకర్యం కలగకూడదు అధికారులకు సూచన చేశారు. దర్శనానంతరం ఎమ్మెల్సీ ఆలయ అధికారులతో మాట్లాడి, కుంభాభిషేక మహోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ మహోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాగునీరు, క్యూలైన్ల నిర్వహణ మరియు ఇతర కనీస సౌకర్యాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎమ్మెల్సీ గారితో పాటు పలువురు నేతలు, ప్రముఖులు పాల్గొన్నారు. వీరిలో పులివెందుల జన సేన ఇంచార్జి హరీష్, మాజీ ఎంపీటీసీ జీవీ రమణ, ఏమిరెడ్డి కృష్ణ రెడ్డి , సీనియర్ నాయకులు డివి సుబ్బారెడ్డి, గిడంగిపల్లి భాస్కర్ రెడ్డి ,టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఆర్.వి. రమేష్, జనసేన నాయకులు గోసల ఆంజనేయులు, మరియు టిడిపి నాయకులునరసింహ రెడ్డి, శివ రెడ్డి, భాను కిరణ్, మహేష్, చైతన్య, జనసేన నాయకులు మల్లి కార్జున, సుధీర్ రెడ్డి, లక్ష్మణ్, పసుపులేటి శ్యామ్, దేవా, ఇడుపులపాయ జయచంద్ర, తా మస్, అంజి తదితరులు పాల్గొని స్వామివారిని సేవించుకున్నారు.



## ఘనంగా విగ్రహ ప్రతిష్ట

**చాపాడు. మే11.ప్రభాతవార్త :**

మండలంలోని పల్లవోలు గ్రామం నందు సోమవారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి పంచలోహ విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. వేద పండితులు తెల్లవారుజాము నుండి మంత్రోచ్చరణల మధ్య హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలలో ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



## వినతులు స్వీకరించిన తహసిల్దార్

**దువ్వూరు, మే 11, ప్రభాతవార్త:**

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి, రైతుల నుండి తాసిల్దార్ సంజీవరెడ్డి వినతి పత్రాలను స్వీకరించారు. ఎక్కువగా రీ సర్వేలో వచ్చిన సమస్యలు అలాగే పేర్లు తప్పు ఉన్నాయని తదితర వాటిపై రైతులు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం వాటిని సంబంధిత అధికారులకు పంపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మండల స్థాయి అధికారులు అందరూ హాజరుకావాలని అన్నారు. వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మీనారాయణ, ఏఈలు సుబ్రహ్మణ్యం, శివకుమార్ పాల్గొన్నారు.



# సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి





**మైదుకూరు, మే 11, ప్రభాతవార్త:**

మండలంలోని ముదిరెడ్డి పల్లి గ్రామంలో పల్లె ప్రజలకు కొన్ని సంఘటనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మైదుకూరు పట్టణ సి.ఐ రమణా రెడ్డి సోమవారం సాయంత్రం ముదిరెడ్డి పల్లె ప్రజలకు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, బ్యాంక్ ఫ్రాడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అవగాహన కల్పించారు. సామాజిక అంశాల్లో భాగంగా చీటింగ్, ఫ్యాక్షన్, సోషల్ మీడియా దుర్వినియోగం వల్ల కలిగే నష్టాలు, మహిళా రక్షణ, శిశక్తిశి యాప్ వంటి సాంకేతికతను ఉపయోగించడం మరియు మహిళలకు రక్షణ కల్పించే వివరాలు, గ్రామస్తులలో చట్టంపై, గ్రామాల్లో ప్రశాంతతను కాపాడటంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైదుకూరు పట్టణ సిఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో పలువురు పోలీసులు, గ్రామంలోని ప్రజలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## దొడ్డిపల్లి శ్రీ మాతమ్మ ఆలయానికి 75లక్షలు లక్షలు మంజూరు

**పీలేరు, మే 8 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని ప్రాచీన ఆలయాల పునరుద్ధరణకు సర్వ శ్రేయో నిధుల నుంచి భారీగా నిధులు మంజూరయ్యాయి. ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేయించిన పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి దొడ్డిపల్లి టీడీపీ ఇన్‌చార్జి నారే సతీష్ కుమార్ రెడ్డి, గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పీలేరు మండలం దొడ్డిపల్లి గ్రామంలోని అన్నంగి వారి పల్లిలో ఉన్న ప్రాచీన శ్రీ మాతమ్మ ఆలయానికి 75,00,000/. లక్షలు చెన్నకేశవ స్వామి ఆలయ పునరుద్ధరణకు రూ. 63,50,000/, నిధులు మంజూరయ్యాయి.

వార్త

రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

ఖాజీపేట, వల్లూరు, చెన్నూరు, కడప కలెక్టరేట్

ఇంటర్వ్యూ తేది : 13.05.2026
మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086